
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సోమవారం 05-01-2026 సంపుటి : 1 సంచిక : 116 ఎడిటర్ : కుమార్ పేజీలు : 4 వెల రు : 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar





# ప్రజలకు చేరువ తెలుగు దినపత్రిక క్యాలెండరును ఆవిష్కరణ చేసిన శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర.





**కనిగిరి : ప్రజలకి చేరువ**

ప్రముఖ దినపత్రిక ప్రజలకు చేరువ పత్రికా క్యాలెండరు ను ఆదివారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కనిగిరి లోని కరెంట్ ఆఫీస్ నందు ఆవిష్కరించారు. కనిగిరి పట్టణంలోని విద్యుత్ కార్యాలయ ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముగ్గులపోటీకి వచ్చిన మహిళలు ఆవిష్కరించిన క్యాలెండరు ను వీక్షించారు. క్యాలెండర్ ఆవిష్కరించిన కార్యక్రమంలో పట్టణ తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి, తమ్మనేని సురేంద్ర, ఉండేలా శ్రీనివాసులు రెడ్డి, రామ సుబ్బారెడ్డి, ఏనుగు శీను, మాజీ ఎంపీపీ నంబల వెంకటేశ్వర్లు, మహిళలు టిడిపి నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ట్రూ అప్ చార్జీల విషయంలో ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం



**- గత పాలనలో రాష్ట్రానికి లక్ష 29 వేల కోట్ల రూపాయల అప్పులు మిగిల్చారు**
**- సీఎం చంద్రబాబు విద్యుత్ అంశంపై ప్రత్యేక దృష్టి**
**- ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి**

**కనిగిరి : ప్రజలకి చేరువ**

ట్రూ అప్ చార్జీల విషయంలో ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు విద్యుత్ అంశంపై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచినట్లు రూ.32 వేల కోట్ల భారాన్ని మోపారని అన్నారు. విద్యుత్ చార్జీలు పెంచమని ఇచ్చిన మాటను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకున్నదని స్పష్టం చేశారు.గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి విద్యుత్ చార్జీలు పెంచబోమని చెప్పి, ఐదు సంవత్సరాల్లో తొమ్మిది సార్లు పెంచారని విమర్శించారు. దీని వల్ల ప్రజలపై సుమారు రూ.32 వేల కోట్ల భారాన్ని మోపారని తెలిపారు. ట్రూ అప్ చార్జీల విషయంలో ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, ప్రజలపై ఎలాంటి భారం లేకుండా ట్రూ అప్ చార్జీలను ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. అలాగే ప్రతి యూనిట్‌కు 13 పైసలు తగ్గిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. .గత పాలనలో రాష్ట్రానికి లక్ష 29 వేల కోట్ల రూపాయల అప్పులు మిగిల్చారని విమర్శించారు.

# ఎస్సీ బాలికల హాస్టల్ ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలి

**రాష్ట్ర ఎస్సీఉఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన సేవాలాల్ స్టూడెంట్ యూనియన్**



ప్రజలకు చేరువ
తెలంగాణ రాష్ట్ర ఎస్సీఉఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారిని సేవాలాల్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్ సిద్దిపేటలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఎస్సీ బాలికల హాస్టల్‌లో ఇటీవల చోటు చేసుకున్న ఘటనపై పూర్తి వివరాలు చైర్మన్‌కు తెలియజేశారు. హాస్టల్‌లో నివసిస్తున్న బాలికను అకారణంగా కర్రతో కొట్టి, విచక్షణరహితంగా దూషించిన వార్డెన్ భవానిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రాత్రి సమయంలో హాస్టల్‌లోకి అక్రమంగా ప్రవేశించిన వ్యక్తులపై కూడా చట్టప్రకారం శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ బాలురుఉబాలికల వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో నూతన మెనూ ప్రకారం భోజనం అందించడంతో పాటు అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంతోష్ నాయక్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా బాలికల వసతి గృహాలపై రాష్ట్ర అధికారులు, స్థానిక పోలీసులు నిత్య పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు జారీ చేయాలన్నారు. దీనికి స్పందించిన రాష్ట్ర ఎస్సీఉఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సంబంధిత అధికారులకు తక్షణమే ఆదేశాలు జారీ చేసి, ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# సావిత్రిబాయి పూలే జయంతి.. సందర్భంగా ఆ తల్లికి ఘన నివాళులు అర్పిస్తున్న.. సర్పంచ్

**- దిడ్డి మోహన్ రావు**



భారతదేశంలో తొలి మహిళా.. ఉపాధ్యాయురాలిగా, స్త్రీ విద్యకు పునాదులు వేసిన మహనీయురాలు..సావిత్రిబాయి పూలే గారి జయంతిని, కాటాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా జరుపుకున్నాము .జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఈ సందర్భంగా గౌరవంగా స్మరించుకుంటున్నాం . విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని నిరూపించిన సావిత్రిబాయి పూలే గారి సేవలు నేటికీ మహిళలకు, ఉపాధ్యాయులకు ప్రేరణగా నిలుస్తున్నాయి అని.. సర్పంచ్ దిడ్డి మోహన్ రావు అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముంద్రాతి రాజమౌళి మాజీ సర్పంచులు పులి నరసయ్య మేడిశెట్టి నరసింహయ్య మాజీ ఎంపిటిసి దానక నర్సింగ రావు ఉపసర్పంచ్ పాలకుర్తి బాబు మాజీ పిఎస్సిఎస్ వైస్ చైర్మన్ ఇందారపు లాలయ్య మాజీ కోఆప్షన్ మెంబెర్ దిలావర్ ఖాన్ గ్రామ కమిటీ తడక హరీష్ దిడ్డి రంజిత్ ఎల్ పి వెంకటేష్ ఎల్ పి అనిల్ యాకూబ్ అంబేద్కర్ అధ్యక్షులు గంగేల్లి విజయ్ సిఐటియు మండల నాయకులు చిట్టినేని శ్రీనివాస్ బందెల తిరుపతి సందీప్ కందకట్ల సాంబయ్య పుల్లూరి రాజు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు .

# ముత్యంపేట పద్మశాలి సంఘ అధ్యక్షునిగా కొండబత్తిని త్రినాథ్



ప్రజలకు చేరువ
మల్యాల మండలం ముత్యంపేట పద్మశాలి సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షునిగా కొండబత్తిని త్రినాథ్. ప్రధాన సలహాదారుడు సామల దేవారాజం. గౌరవ అధ్యక్షులుగా గడ్డం రమేష్. ఉపాధ్యక్షులుగా చెట్టి పల్లి చక్రధర్. ప్రధాన కార్యదర్శి బాలే నవీన్. క్యాషియర్ గా వేముల రవీందర్. సహాయ కార్యదర్శిగా బాలే మధు. కార్యవర్గ సభ్యులుగా మంచాల చంద్రశేఖర్. గడ్డం కృష్ణ హరి. కట్కూరి రమ్య. బాలే నవ్య. కొండ బత్తిని కవిత. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# చాపల మడుగు వారి అన్నప్రాసన వేడుకలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ప్రజలకు చేరువ
నందిగామ మండలం కమ్మవారిపాలెం గ్రామం నందు చాపల మడుగు దీక్షత్ వర్షిత దంపతుల కుమారుడు అన్నప్రాసన వేడుకకు కూటమినేతలతో కలిసి హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ వేడుకకు చిరంజీవి మనన్ కార్తీక్ ను వారి కుటుంబ సభ్యులతో కలిసి అక్షంతలు వేసి ఆశీర్వదించారు

# ఉచిత దంత వైద్య శిబిరం

**- మేము సైతం ఫౌండేషన్**

ప్రజలకు చేరువ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలో మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం డాక్టర్.పెద్దిరాజు సీనియర్ దంత వైద్య నిపుణులు వారిచే నిర్వహించడం జరిగినది,డాక్టర్ పెద్ది రాజు ఉచిత వైద్య శిబిరం కి వచ్చిన 40మంది పేసెంట్లకి ఉచితంగా చూసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగినది.

# ఉచిత నేత్ర వైద్య శిబిరానికి భారీ స్పందన





**- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు**
**- 900 మందికి పైగా తరలివచ్చిన రోగులు**
**- ఉచితంగా కంటి పరీక్షలు మందుల పంపిణీ**
**- పేదల సేవలో ముందుంటాం ఎమ్మెల్యే ఇంటూరి**
**- భవిష్యత్తులో మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహిస్తాం**
**- సభా వేదికపై ఎమ్మెల్యే కుమారుడు సందీప్ పుట్టినరోజు వేడుకలు**

**కందుకూరు : ప్రజలకి చేరువ**
కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం కందుకూరులో నిర్వహించిన ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం సూపర్ సక్సెస్ అయ్యింది. కందుకూరు నియోజకవర్గంతో పాటు చుట్టుపక్కల నియోజకవర్గం కూడా పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. పెదకాకాని శంకర నేత్రాలయ వారి సహకారంతో ఏర్పాటుచేసిన శిబిరంలో 950 మందికి పైగా కంటి పరీక్షలు చేయించుకోగా, వారిలో అవసరమైన వారికి మందులు కూడా పంపిణీ చేశారు. మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించగా, వారందరినీ పెదకాకాని శంకర నేత్రాలయకు తీసుకువెళ్లి ఆపరేషన్లు చేయించే విధంగా ఏర్పాటు చేస్తున్నారు.

**శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు**

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చిన్న కుమారుడు సందీప్ పుట్టినరోజు సందర్భంగా ఈ నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన శిబిరానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఉపాధ్యాయులు, అధికారులు, టిడిపి నాయకులు స్వాగతం పలికారు. అనంతరం అక్కడే సభా వేదికపై సందీప్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన భారీ కేకును సందీప్ కట్ చేయగా, అక్కడికి వచ్చిన వారంతా సందీప్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో పుట్టినరోజులు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షంచారు. అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి నేత్రవైద్య శిబిరాన్ని ప్రారంభించారు.

**పేదల సేవకు ప్రాధాన్యత**

వైద్య ఖర్చులు విపరీతంగా పెరిగిపోయిన ప్రస్తుత సందర్భంలో, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తున్నామని కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ వెనుకబడ్డ కందుకూరు ప్రాంతంలో భవిష్యత్తులో మరిన్ని వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఈసారి అన్ని వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించేలా మల్టీ స్పెషాలిటీ శిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు. అంచనాలకు మించి భారీగా ప్రజలు తరలివచ్చి, వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం పట్ల ఎమ్మెల్యే నాగేశ్వరావు సంతోషం వ్యక్తం చేశారు. చివరిగా వైద్య శిబిరంలో సేవలందించిన డాక్టర్లు, ప్రభుత్వ వైద్య ఆరోగ్య సిబ్బందిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. వాలంటీర్లుగా సేవలందించిన పట్టణ ఆర్యవైశ్యులు, టిడిపి మహిళా కార్యకర్తలు, పార్టీ నేతలకు ఆయన అభినందనలు తెలిపారు.

**900 మందికిపైగా పరీక్షలు**

ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరంలో 950 మందికి పైగా రోగులు పరీక్షలు చేయించుకున్నారు. వారిలో ఎక్కువమందికి కంటి పరీక్షలు నిర్వహించి చుక్కల మందు అందించారు. మిగిలిన వారిలో 400 మందికి కంటి అద్దాలు అవసరమని తేల్చారు. వారందరికీ ఎమ్మెల్యే గారు సొంత ఖర్చుతో కంటి అద్దాలు అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మిగిలిన 250 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని డాక్టర్లు నిర్ధారించగా, వారందరినీ రాబోయే రెండు మూడు రోజుల్లో పెదకాకానిలోని శంకర నేత్రాలకు తరలించి ఆపరేషన్లు చేయించబోతున్నారు, అనంతరం అక్కడే రెండు రోజులపాటు చికిత్స చేసి, తిరిగి రోగులను ఇంటిదగ్గర సురక్షితంగా దించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.కాగా వైద్య శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు, శంకర నేత్రాలయ డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది, స్థానిక వైద్యారోగ్య సిబ్బంది, టిడిపి మహిళా కార్యకర్తలు, వాలంటీర్లుగా సేవలందించిన పట్టణ ఆర్యవైశ్య సోదరులను ఘనంగా సత్కరించారు. తొలి విడతగా 15 మంది రోగులను కంటి ఆపరేషన్ నిమిత్తం శంకర్ నేత్రాలయ హాస్పిటల్ కు బస్సులు తీసుకువెళ్లారు. శిబిరానికి విచ్చేసిన రోగులందరికీ భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు.

# జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ఉగ్ర ప్రమాణ స్వీకారానికి తరలి వెళ్లిన చీర్లదిన్నె పంచాయతి నాయకులు.





**కనిగిరి : ప్రజలకు చేరువ**
కనిగిరి శాసనసభ్యులు ప్రకాశం జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రమాణ స్వీకారానికి ఒంగోలు కు చీర్లదిన్నె పంచాయతీ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు చీర్లదిన్నె నుండి బయలుదేరడం జరిగింది. అంగరంగా వైభవంగా శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జిల్లాపార్టీ అధ్యక్ష పదవీ ప్రమాణస్వీకారం బాజా భజం త్రీల మధ్య పూర్ణకుంభంతో వేద పండితుల మంత్రాలతో ఘనంగా జరిగింది జిల్లా నలుమూలల నుండి లక్షలాది మంది ఒంగోలుకు రావడం జరిగింది. అదేవిధంగా చీర్లదిన్నె పంచాయతి నుండి డీలర్ కొప్పర్తి ఓబులరెడ్డి ఓబులేసు తాళ్ల శ్రీనివాసులరెడ్డి మార్తాల రామచంద్రరెడ్డి ఆటో వినోద్ వారలు ప్రమాణ స్వీకారానికి వెళ్ళినారు. వారి ఆధ్వర్యంలో కొంతమంది నాయకులు వున్నారు.

# టీపీసీసీ డాక్టర్ సెల్ స్టేట్ జనరల్ సెక్రటరీగా డా. రామగిరి రాజేందర్ నియామకం

**ప్రజలకు చేరువ**
హైదరాబాద్ :- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) డాక్టర్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ స్టేట్ జనరల్ సెక్రటరీగా డా. రామగిరి రాజేందర్ నియామకమయ్యారు. అదివారం డాక్టర్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ స్టేట్ చైర్మన్ డా. యం. రాజీవ్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అధికారికంగా స్వీకరించారు.ఈ సందర్భంగా డా. రామగిరి రాజేందర్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యతాయుతమైన పదవిని అప్పగించిన స్టేట్ చైర్మన్ డా. రాజీవ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే టీపీసీసీ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ ఆదేశాలు, కాంగ్రెస్ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా వైద్యులు, ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న నిపుణులను సంఘటితం చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి, పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం, వైద్య సిబ్బంది సమస్యల పరిష్కారం వంటి అంశాలపై టీపీసీసీ డాక్టర్ సెల్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన



పేర్కొన్నారు.అదేవిధంగా, మారుతున్న జీవనశైలి కారణంగా పెరుగుతున్న మధుమేహం (డయాబెటిస్), అధిక రక్తపోటు (హై బీపీ), స్థూలకాయం (ఊబకాయం), అధిక కొలెస్ట్రాల్ వంటి లైఫ్‌స్టైల్ సంబంధిత వ్యాధులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకునేలా ప్రజలను చైతన్యవంతులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ చేపట్టే ప్రజా ఆరోగ్య కార్యక్రమాలు, అవగాహన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాల నిర్వహణలో టీపీసీసీ డాక్టర్ సెల్ చురుకుగా పాల్గొంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, డాక్టర్లు, డాక్టర్ సెల్ ప్రతినిధులు పాల్గొని డా. రామగిరి రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ రంగ సంస్థల్లో దోబీ పోస్టు రజకులకే కేటాయించాలి.

# రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక

**- 102 జీవోను అమలు చేయాలన్న కొల్లూరు లక్ష్మనారాయణ..**
**- అధునాతన ధోబీ ఘాట్ ఏర్పాటు చేయాలన్న సంగెం రమేష్..**

ప్రజలకు చేరువ

కూస సుదర్శన్ నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలోని వాసవి పంక్షన్ హాల్లో డివిజన్ రజక సంఘం అధ్యక్షులు కొల్లూరు లక్ష్మనారాయణ అధ్యక్షతన సమావేశం ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత రజకుల జీవితాలు మారుతాయని ఆశపడడం కానీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు అడియాసలైనాయని రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక వాపోయారు. ముఖ్యనాయకుల సమావేశానికి డాక్టర్ పొనుగోటి గోపాల్ ,రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇల్లందుల సాంబయ్య,తెలంగాణ రజక రిజర్వేషన్



సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , జిల్లా అధ్యక్షులు ఐలోని అభిషేక్ , ఈస్ట్ జోన్ కన్వీనర్ నార్లగిరి కుమారస్వామి, జిల్లా నాయకులు సంగెం రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా రజక ఫెడరేషన్ ఏర్పాటు చేయకపోవడంతో రజక వృత్తిదారులకు అందవలసిన సంక్షమ పథకాలు అందకపోవడంతో వృత్తిదారులు అయోమయంలో పడ్డారని కాబట్టి తక్షణమే ఫెడరేషన్ చైర్మన్ ను ఏర్పాటు చేసి 1000 కోట్లు కేటాయించాలని ప్రజాసంక్షమ ప్రభుత్వం అని ప్రకటించిన ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డిని కోరారు.డివిజన్ అధ్యక్షులు కొల్లూరు లక్ష్మనారాయణ మాట్లాడుతూ దోబీ కాంట్రాక్టు రజకులకే కేటాయించాలని తీసుకొచ్చిన గత ప్రభుత్వం 102 జీవోను ఈ ప్రభుత్వం అమలు చేయాలని కోరారు.నర్సంపేటలో నూతనంగా నిర్మిస్తున్న 250 పడకల ప్రభుత్వ హాస్పిటల్లో,మెడికల్ కాలేజీ హాస్టల్,గురుకుల హాస్టల్ వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో దోబీ కాంట్రాక్టు రజకులకే కేటాయించాలని అదేవిధంగా దోబీ పోస్టులు రజకులకే కేటాయించాలని వారన్నారు.ఈ సమావేశానికి రాయరాకుల సారంగపాణి, జిల్లా నాయకులు మామిడాల నర్సయ్య, గాదె భద్రయ్య,చెన్నరావుపేట మండల అధ్యక్షులు ఉప్పుల భిక్షపతి, ప్రధాన కార్యదర్శి బర్ల యాకయ్య, దుగ్గొండి మండల అధ్యక్షులు రాయరాకుల జాకీ, నర్సంపేట పట్టణ మాజీ అధ్యక్షులు ఐలోని శ్రీను, ప్రధాన కార్యదర్శి తరిగొప్పుల రమేష్,కమిటీ సభ్యులు కొల్లూరు భాస్కర్,చౌడారం బాలయ్య,గుడికందుల సదయ్య,నెల్లుట్ల సాంబయ్య,శివ,కొరండ్ల రాంచందర్,సంగెం రామచంద్రు,ఉప్పుల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దామెరలో అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు

**- గెలుపొందిన వార్డు సభ్యులకు శాలువాలతో సన్మానం**

ప్రజలకు చేరువ



దామెర మండల కేంద్రంలో ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఆదివారం భారతరత్న డాక్టర్ భీమ్‌రావు అంబేద్కర్ విగ్రహానికి పువ్వుల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పుల రాజ్‌కుమార్, పోతుల కొమ్మాలు, గరిగె కృష్ణమూర్తి, మొద్దు ప్రవీణ్, దామెర కట్టయ్య, దామెర రమేష్, వేల్పుల ప్రసాద్, దామెర రతన్, సదిరం వంశీ, వేల్పుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇటీవల ఎన్నికల్లో గెలుపొందిన వార్డు సభ్యులకు బీజేపీ దామెర మండల అధ్యక్షులు వేల్పుల రాజ్‌కుమార్ శాలువాలు కప్పి సన్మానం చేశారు. ప్రజాసేవలో అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

# ఆరోగ్యమే మహా భాగ్యం అంటున్న.. సర్పంచ్ దిడ్డి మోహన్ రావు

**ఈరోజు ఉదయం కాటాపూర్... గ్రామంలో క్విట్ ఇండియా సైక్లింగ్.. కార్యక్రమంలో సర్పంచ్.. దిడ్డి మోహన్ రావు.. యువకుల తో కలిసి సైక్లింగ్ చేశారు .**



ప్రజలకు చేరువ

అనంతరం యువకుల తో మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం ముఖ్యమని అందుకే ప్రతి ఒక్కరూ ప్రతి ఉదయం వాకింగ్ రన్నింగ్ సైక్లింగ్ చేసి ఆరోగ్యాన్నీ కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపీటీసీ రాజమౌలీ దానూక నర్సింగరావు ఉప సర్పంచ్ పాలకుర్తి బాబు యువకులు సయ్యద్ వహీద్, రాజకు,పల్నాటి రాంబాబు,తడక హరీష్ ,దిడ్డి సూర్య, తడక సాయి కిరణ్, మారుతి,గంగెళ్ళి విజయ్, ఎల్పీ వెంకటేష్ సురభాక సురేష్ ,పుల్లూరి రాజు,పల్నాటి మహేష్,పూజారి విష్ణు, మబ్బు నవీన్, కందకట్ల సాంబయ్య, బందేల సారయ్య. ఎల్పీ రాంబాబు బందెల తిరుపతి పాల్గొన్నారు .

# నందిగామ లో రాష్ట్ర ఓబీసీ సంక్షమ సంఘం తరపున సావిత్రిబాయి పూలే కు ఘన నివాళులు

ప్రజలకు చేరువ

భారత తొలి మహిళ ఉపాధ్యాయురాలు 195వ సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం నెహ్రు నగర్ స్థానిక ఒక కార్యాలయం నందు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఓబీసీ సంక్షమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ పాల్గొని కార్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే స్ఫూర్తిని తీసుకొని ఆమె ఆశయాలను కొనసాగించాలని కోరారు పూలే జీవితం దేశంలోని మహిళలకు స్ఫూర్తి దాయకమని ఆమె



సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం భారత రత్న ప్రకటించాలని అఖిల భారత ఓబీసీ సంక్షమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ ప్రధాని నరేంద్ర మోడీ కి విజ్ఞప్తి చేశారు అఖిల భారత ఓబీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చాట పర్తి పోసి బాబు మాట్లాడుతూ విద్య ద్వారా నే సామాజిక అసమానతలు అదిగ మించ వచ్చునని మహాత్మా జ్యోతిభా పూలే భావించి తన సతీమణి సావిత్రి బాయి పులే ని విద్యా వంతురాలి గా తీర్చిదిద్దారని, తన భర్త పూలే చూపిన మార్గంలో నడుస్తూ అనేక స్లంక్లిష్ట పరిస్థితుల ను అధిగమించి బాలికల విద్య అభ్యున్నతి కి సావిత్రి బాయి పూలే జీవితాంతము కృషి చేశారని చాట పర్తి పోసి బాబు శ్లాఘించారు ఓబీసీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి దేవరకొండ రమాదేవి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా సావిత్రి బాయి పూలే ఆశయాల సాధన దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని సమాజంలో స్త్రీ జాతి మొత్తం సావిత్రిబాయి పూలే ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని అన్నారు అనంతరం వరప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ నా దగ్గర ఉన్నాయి సావిత్రిబాయి పూలేకి భారత రత్న ప్రకటించాలని ప్రధాని మోడీకి వరప్రసాద్ యాదవ్ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమం లో మురుమూరి శివ బుర్రా వెంకటరావు బీజేపీ సైదా కురగంటి హనుమంతరావు కట్టుకూరి సుందరరావు షేక్ శుభానీ షేక్. మస్తాన్ పఠాన్ కుంచపు లక్ష్మణ్ పాస్తా యేసు నాగలక్ష్మ భవాని జెట్టిబోయిన గౌరీ శంకర్ కే. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# తడుక శ్రీనివాస్ గౌడ్ ను పరామర్శించిన, బీసీ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



ప్రజలకు చేరువ

నర్సంపేట మండలం రాజీపేట గ్రామానికి చెందిన తడుక శ్రీనివాస్ గౌడ్ తన రోజువారీ గీత వృత్తిలో భాగంగా శుక్రవారం సాయంత్రం సుమారు 6గంటల సమయంలో తాడిచెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారీ కింద పడడంతో తోటి గీత కార్మికులు చికిత్స నిమిత్తం నర్సంపేటకు తరలించిన శ్రీనివాస్ గౌడ్ ను బీసీ సంక్షమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పరామర్శించారు.ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ రోజువారీ వృత్తిలో భాగంగా కల్లు గీత కార్మికుడు ప్రమాదవశాత్తు తాడిచెట్టు ఎక్కుతున్న క్రమంలో జారీ కింద పడడంతో ఎడమ కాలు తొంటి భాగంలో బొక్క విరగి తీవ్ర గాయాలపాలైన శ్రీనివాస్ గౌడ్ కు ఆపరేషన్ చేయడం జరిగిందన్నారు. కావున శ్రీనివాస్ వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని అదే విధంగా ఎక్స్ గ్రేషియా అందించి ఆదుకోవాలని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కులాలకు చెందిన వారు తమ జీవనాధారం కోసం నిరంతరం కుల వృత్తులు చేసుకుని జీవనం కొనసాగిస్తున్న వారికి అనుకోకుండా జరిగే ప్రమాదాలకు గురైన ప్రతి ఒక్కరికీ ఆ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయం చేసి ఆదుకునే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని డ్యాగల శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం, ముదిరాజ్ సంఘం మండల నాయకులు నూనె నర్సయ్య ముదిరాజ్, బీసీ సంఘం పట్టణ నాయకులు శీరంశెట్టి రాజేందర్ పెరక, మారపాక రమేష్, నూనె రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# బాలమిత్రుడు మరణం కుటుంబానికి లక్ష రూపాయల సహాయం అందించిన స్నేహితులు

ప్రజలకు చేరువ



పెబ్బేరు మండలం వైశాఖపూర్ గ్రామానికి చెందిన తోటి బాల్య మిత్రుడు గ్రా.భరత్ కుటుంబనికి 106500 ఆర్థిక సహాయం అందజేసిన 2011-2012 రాజ బ్యాచ్ తోటి మిత్రులు శ్రీ రాఘవేంద్ర విద్యా నిలయం పెబ్బేరు 2011-12 బ్యాచ్ ఫ్రెండ్స్ గతంలో ట్రాక్టర్ ప్రమాదంలో చనిపోయిన భరత్ కుటుంబానికి ఆర్థికంగా భరోసా ఇచ్చి ఒక లక్ష ఆరు వెయ్యిల అయిదు వందల రూపాయలు వారి కుటుంబంలోని వారి భార్యా(శిరీష) పిల్లలకు మరియు తల్లిదండ్రులకు వారి స్నేహితులు అందజేశారు వారి తోటి మిత్రుడు ఇంత చిన్నతనంలో చనిపోవడం బాధాకరంగా ఉందని వారి స్నేహితులు బాధపడుతూ వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చి స్నేహితులందరూ కలిసి తమకు తోచినంత సహాయంగాఆర్థికంగా సహాయం అందించారు.కార్యక్రమంలో జక్కుల రాఘవేందర్,కుర్వ కేశవులు, వెంకటేష్, మహేష్, భాస్కర్, చెన్నరాయుడు, కురుమూర్తి, రాము, గణేష్, శివ, సత్తి ఫ్రెండ్స్ తదితరులు పాల్గొన్నారు


# కరాటే బెల్ట్ సాధించిన విద్యార్థులు సన్మానించిన ఎస్సై హిమబిందు

ప్రజలకు చేరువ



ఉమ్మడి పెబ్బేరు మండలానికి చెందిన మాస్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్ట్ టెస్ట్ లో ఆదివారం సుమన్ సుటోకన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రీటింగ్ టెస్టులు నిర్వహించారు. ఇందులో బాల,బాలికలను విభాగంలో నయన,సాయి సుజన్,రోహిత్ నాయక్,నిత్యశ్రీ సిద్ధార్థ, శ్రీధర్,జశ్విత,సాత్విక,దర్శిక, జతిన్,కలర్ బెల్ట్ లో ఉత్తీర్ణత సాధించారని బ్లాక్ బెల్ట్ విభాగంలో రంగస్వామి,ధనుష్ కు కన్ఫర్మేషన్ బ్లాక్ బెల్ట్ లో ఉత్తీర్ణత సాధించిన వారికి శ్రీరంగాపురం ఎస్ఐ. హిమబిందు బెల్టులు అందజేశారని కరాటే ఇన్స్పెక్టర్ భీష్మనాథ్ సన్మానించి కు.1000 తీం నగదు రివార్డును అందజేశారని.ఈ కార్యక్రమంలో బ్లాక్ బెల్ట్,జోషిక వేదవతి,గౌతం,జ్ఞానేశ్వర్,తస్విన్ పాల్గొన్నారు అని కరాటే మాస్టర్ శ్రీనివాసులు తెలిపారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న



ప్రజలకు చేరువ

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం ప్రాంతంలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఒక శునకాన్ని గమనించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ వెంటనే తన వాహనాన్ని ఆపి శునకాన్ని రహదారి పక్కకు తీసుకెళ్లి ఆహారం అందించారు అనంతరం స్థానిక పశు వైద్యాధికారికి సమాచారం అందించి చికిత్సకు ఏర్పాట్లు చేశారు ఈ ఘటనలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మానవత్వం దయగుణాన్ని పలువురు ప్రశంసిస్తూ ఆయనను అభినందించారు

# పేకాట స్థావరం పై మెరుపు దాడి పేకాట రాయుళ్లను అరెస్టు చేసిన వి ఎం బంజర్ ఎస్ ఐ కె వెంకటేష్

ప్రజలకు చేరువ



పెనుబల్లి మండలం గ్రామ శివారు సీతారామపురం వద్ద మామిడి తోటలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం రాగా ఎస్ ఐ వెంకటేష్ తన సిబ్బందితో మామిడి తోటకు వెళ్లి అక్కడ పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి ఒక ఒక మోటార్ సైకిల్ 3200 నగదు మరియు 52 పేక ముక్కలను పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి సదరు ముద్దాయిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు




## ఫ్లాపులతో కొట్టుమిట్టాడుతున్న మృణాల్..

# బుట్ట సర్దాల్సిందేనా?

హిందీ టీవీ సీరియల్ నటిగా కెరియర్ ఆరంభించి, ఆ తర్వాత నటిగా గుర్తింపు సొంతం చేసుకుంది మృణాల్ ఠాకూర్. తెలుగులో హను రాఘవపూడి దర్శకత్వంలో.. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నేరుగా తెలుగులో నటించిన తొలి చిత్రం సీతారామం. ఈ సినిమాలో సీత పాత్రలో చాలా అద్భుతంగా ఒదిగిపోయి నటించింది మృణాల్ ఠాకూర్. తెలుగులో మొదటి సినిమానే అయినా.. ఆ సినిమాలోని పాత్రతో తెలుగువారి హృదయాలను దోచుకుంది.పైగా తెలుగు ఆడియన్స్ ఈమెను ఓన్ చేసుకున్నారు. తర్వాత నాచురల్ స్టార్ నాని హీరోగా నటించిన హాయ్ నాన్న సినిమాలో కూడా నటించి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.ఆ తర్వాత విజయ్ దేవరకొండ హీరోగా వచ్చిన ది ఫ్యామిలీ స్టార్ సినిమాలో కూడా కథానాయికగా నటించింది కానీ ఈ సినిమా పెద్దగా వర్కౌట్ కాలేదు. ఇక ఈ సినిమా తర్వాత ఈమెకు తెలుగులో అవకాశాలు రాలేదు. పైగా దాదాపు ఐదు సంవత్సరాల సినీ కెరియర్లో రెండు చిత్రాలు తప్ప మరో సినిమా ఈమెకు విజయాన్ని అందించలేదు. అటు కథానాయికగా ఎదిగిన బాలీవుడ్ లో కూడా వరుసగా ఎదురు దెబ్బలు తగులుతూనే వచ్చాయి. 2019లో హృతిక్ రోషన్ హీరోగా నటించిన సూపర్ 30 సినిమాతో మంచి బ్రేక్ అందుకున్న ఈమె.. ఆ తర్వాత ఒక్క సినిమాతో కూడా సక్సెస్ అందుకోలేకపోయింది.సూపర్ 30 తరువాత బాలీవుడ్ లో తూఫాన్, బాట్లా హౌస్, జెర్సీ, సెల్ఫీ, గుమ్రా, ఆంఖ్ మిచోలి, పిప్పా ఇలా పలు చిత్రాలు చేసింది. కానీ వరుస పరాజయాలే పలకరించాయి. ఇక ఇప్పుడు సన్నాఫ్ సర్దార్ 2లో కూడా నటించింది. అజయ్ దేవగన్ హీరోగా నటించిన ఈ సినిమా కూడా గత శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాకు ప్రీ రిలీజ్ బజ్ పెద్దగా లేకపోవడం వల్ల ఓపెనింగ్స్ రాలేదు. టికెట్ పై 50% ఆఫర్ పెట్టినా కూడా తొలిరోజు థియేటర్లలో జనం కనిపించకపోవడం, పైగా డివైడ్ టాక్ రావడంతో కలెక్షన్లు కూడా సాధించలేకపోయింది. దాంతో వారంలోపే డిజాస్టర్ మూవీగా తేలిపోయింది ఈ సినిమా.ప్రస్తుతం ఈమె ఆశలన్నీ అడివి శేష్ హీరోగా నటిస్తున్న డెకాయిట్ సినిమాపైనే ఉన్నాయి. సాధారణంగా అడివి శేష్ సినిమాలు అంటే మంచి కంటెంట్ తో వస్తాయని అందరికీ తెలిసిందే. ఇప్పటికే ఆయన నుంచి వచ్చిన గూఢచారి , హిట్ 2 వంటి చిత్రాలు భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు డెకాయిట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. మొదట ఈ సినిమాలో శృతిహాసన్ కథానాయికగా ఎంపిక అయ్యి.. కొంత భాగం షూటింగ్ కూడా పూర్తి చేశారు. కాకపోతే శృతిహాసన్ వరుస సినిమాల బిజీ షెడ్యూల్స్ కారణంగా ఈ సినిమాకి డేట్ కేటాయించలేకపోయింది. ఫలితంగా సినిమా నుండీ తప్పుకుందని అడివి శేషు ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు. ఇప్పుడు ఆ ఛాన్స్ మృణాల్ ఠాకూర్ కి వచ్చింది. మరి ఈ సినిమాతో నైనా కం బ్యాక్ ఇస్తుందా? ఒకవేళ ఈ సినిమా బెడిసి కొడితే ఇక బుట్ట సర్దాల్సిందేనా ? అనే అనుమానాలు కూడా ఫిలిం ఇండస్ట్రీలో వినిపిస్తున్నాయి. మరి ఈ ఒక్క సినిమాపై ఆశలు పెట్టుకున్న మృణాల్ కి ఎలాంటి ఫలితం లభిస్తుందో చూడాలి.

## ఇరాన్ -ఇజ్రాయెల్ యుద్ధం 'విశ్వంభర'కు శాపంగా!





సంక్రాంతి కానుకగా రిలీజ్ అవుతుందని ప్రచారం జరిగింది. కానీ అది సాధ్య పడలేదు. ఆ తర్వాత వేసవి సహా పలు మాసాలు రిలీజ్ పరంగా తెరపైకి వచ్చాయి. ఇరాన్ -ఇజ్రాయెల్ యుద్ధం విశ్వంభరకు శాపంగా మారిందా? మెగాస్టార్ సినిమా విడుదల వాయిదాకు ఈ వార్ ప్రధాన కారణమా? అంటే అవుననే విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చిరంజీవి కథనా యకుడిగా వశిష్ట దర్శకత్వంలో విశ్వంభర రెండేళ్ల క్రితం ప్రారంభమైంది. కానీ ఇంత వరకూ ఆ సినిమా రిలీజ్ అయింది లేదు. సంక్రాంతి కానుకగా రిలీజ్ అవుతుందని ప్రచారం జరిగింది. కానీ అది సాధ్య పడలేదు. ఆ తర్వాత వేసవి సహా పలు మాసాలు రిలీజ్ పరంగా తెరపైకి వచ్చాయి.ఇదా అసలు కారణం: కానీ అదంతా ప్రచారం వరకే పరిమితమైంది. ఆ తర్వాత కొన్ని రోజులకు సోషియా ఫాంటసీ సినిమా కావడంతో సీజీ , వీఎఫ్ ఎక్స్ పనుల కారణంగా రిలీజ్ ఆలస్యమవుతోంది? అన్న అసలు కారణంగా తెరపైకి వచ్చింది. సాధారణంగా టెక్నికల్ అంశాలున్న సినిమా రిలీజ్ కు సమయం ఎక్కువగానే పడుతుంది. రెగ్యులర్ సినిమాల్లా వీటిని రిలీజ్ చేయడం సాధ్యపడదు. వర్క్ అంతా పర్ఫెక్ట్ గా ఉండాలి. ఔట్ పుట్ విషయంలో పూర్తి సంతృప్తి ఉండాలి. అప్పుడే రిలీజ్ కు ఛాన్స్ ఉంటుంది. అడుగడుగునా అవరోధాలు: ఈ విషయంలో దర్శకుడు వశిష్ట మరింత శ్రద్ధగా పని చేస్తున్నారు. అన్నయ్య నమ్మి ఇచ్చిన అవకాశాన్ని నిలబెట్టుకోవాలని శక్తి వంచన లేకుండా శ్రమిస్తున్నారు. అయితే తానెంత శ్రమించినా దైవం కూడా ఓ చిన్న చూపు చూడాలి. కానీ ఈ విషయంలో వశిష్టకు అవరోధాలు తప్పడం లేదు. ఈ సినిమాకు సంబం ధించిన సీజీ, వీఎఫ్ ఎక్స్ పనులు చాలా కంపెనీలకు ఇచ్చారు. రకరకాల కంపెనీలు వివిధ అంశాలపై పని చేస్తున్నాయి. దీనిలో భాగంగా ప్రధాన బాధ్యతలు ఇరాన్ కు చెందిన ఓ ప్రఖ్యాత కంపెనీకి అప్ప గించారు. మరో పాట పెండింగ్ లో: కానీ అదే సమయంలో ఇరాన్ -ఇజ్రాయెల్ మధ్య యుద్ధం మొదలవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచి పోయాయి. ఆ కారణంగా నాలుగు నెలల సమయం వృద్ధాగా పోయింది. దాంతో పాటు డబ్బు కూడా వృద్ధా ఖర్చుగా మారింది. ఆ తర్వాత అవే పనులు కెనడాకు చెందిన మరో కంపెనీకి అప్పగించారుట. ప్రస్తుతం సీజీ పనులు కెనడా లో జరుగుతున్నట్లు వశిష్ట తెలిపారు. అలాగే సినిమాకు సంబంధించి మరో పాట చిత్రీ కరించాల్సి ఉందిట. ఆ పాట ఈనెల 25 నుంచి చిత్రీకరించనున్నారు. కొంత ప్యాచ్ వర్క్ కూడా పూర్తి చేయ ల్సి ఉందిట. ఇవన్నీ పూర్తయిన తర్వాత ఫైనల్ ఔట్ పుట్ చూసుకున్న అనంతరమే రిలీజ్ తేదీని పక్కాగా ప్రకటించే అవకాశం ఉందని వశిష్ట మాటల్ని బట్టి తెలుస్తోంది.

## ప్రపంచ రికార్డ్ బ్రేక్ చేసిన దీపిక.. ఇన్‌స్టాగ్రామ్‌లో అరుదైన రికార్డ్!



ఈ మధ్యకాలంలో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టే కొత్తవాళ్లను మొదలుకొని సీనియర్ స్టార్ సెలబ్రిటీల వరకు చాలామంది సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా ఈ సోషల్ మీడియా ఖాతాల ద్వారా తమకు సంబంధించిన ప్రతి విషయాన్ని అభిమానులతో పంచుకుంటున్నారు. అలాగే ప్రమోషనల్ వీడియోలు కూడా షేర్ చేస్తూ.. ఒకవైపు ఆర్థికంగా ఎదుగుతూనే.. మరొకవైపు అరుదైన రికార్డులు కూడా క్రియేట్ చేస్తూ అందరిని ఆశ్చర్యపరుస్తున్నారు. ఇప్పుడు ఈ జాబితాలోకి బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొనే కూడా చేరిపోయింది. ఈమె చేసిన ఒక్క రీల్ ఏకంగా ప్రపంచ స్థాయి రికార్డును బ్రేక్ చేయడమే కాకుండా ఇన్‌స్టాగ్రామ్‌లో అరుదైన రికార్డు అందుకుంది దీపిక పదుకొనే.అసలు విషయంలోకి వెళ్తే.. తాజాగా దీపికా పదుకొనే హిల్టన్ అనే హోటల్ యాడ్ కోసం పనిచేసింది. ఈ యాడ్ కు సంబంధించిన వీడియోని ఆమె తన సోషల్ మీడియా ఖాతా ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంది. అయితే ఈ రీల్ షేర్ చేసిన 8 వారాలలోనే.. ఏకంగా 1.90 బిలియన్ల(190 కోట్ల )వ్యూస్ వచ్చాయి. దీంతో ఇది ప్రపంచంలోనే అత్యధిక వ్యూస్ రాబట్టిన రీల్ గా రికార్డ్ సృష్టించింది. అయితే ఇప్పటివరకు ఈ రికార్డు హార్దిక్ పాండ్య (1.6 బిలియన్లు)పై ఉండేది ఇప్పుడు ఆ రికార్డును దీపికా పదుకొనే బ్రేక్ చేసింది. ఇకపోతే దీపిక పదుకొనేకి ఇన్‌స్టాగ్రామ్‌లో సుమారుగా 80 మిలియన్ల ఫాలోవర్స్ ఉన్నారు.ఇదిలా ఉండగా మరోవైపు ఈ అరుదైన రికార్డును అందుకోవడంతో దీపికాపై అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. అందులో భాగంగానే కొంతమంది ఫాలోవర్స్ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఒక నెలలో రెండు బిలియన్ వీక్షణలు సాధించడం మామూలు విషయం కాదు అని ఒక నెటిజన్ కామెంట్ చేస్తే.. మరొక నెటిజన్ 1.9 బిలియన్ అంటే ఎంత? నేను మొదటిసారి బిలియన్ వీక్షణాలను చూశాను అంటూ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఇంకొక అభిమాని ఇది కేవలం ఒక ఆడ్ మాత్రమే.. ఇక మీరే ఊహించండి.. ఒక ప్రకటనకే దీపిక ఇంత వైరల్ అయింది అంటే.. ఆమె నిజంగా ఎంత ఐకానిక్ అని ఆలోచించండి అంటూ.. ఇలా ఎవరికి వారు తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు.

## తెలుగు సినిమాలో జాక్వెలిన్, ట్విస్ట్ ఏంటంటే..!



శ్రీలంక బ్యూటీ అయినప్పటికీ జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కి ఇండియాలో మంచి ఫాలోయింగ్ దక్కింది. దశాబ్ద కాలంగా బాలీవుడ్‌లో తెగ సందడి చేస్తూనే ఉంది. రియాల్టీ షో లు, స్టేజ్ షోలు, సినిమాలు ఇలా చెప్పుకుంటూ పోతే జాక్వెలిన్ ఇండియన్ ప్రేక్షకుల కోసం చాలానే చేసింది. సిడ్నీ విశ్వ విద్యాలయం నుంచి మాస్ కమ్యూనికేషన్స్‌లో పట్టా తీసుకున్న జాక్వెలిన్ శ్రీలంకలో మొదట టెలివిజన్ రిపోర్టర్‌గా పని చేసింది. ఆ తర్వాత మోడల్‌గా మారి, 2006లో మిస్ యూనివర్స్ శ్రీలంక కిరీటాన్ని గెలుచుకోవడం ద్వారా ఆమె కెరీర్ మొత్తం మారింది. 2006లో మిస్ యూనివర్స్ కి గాను లంక నుంచి ప్రాతినిధ్యం వహించడం ద్వారా ప్రపంచం దృష్టిని ఆకర్షించింది.2009లో ఇండియాలో మోడల్‌గా జాక్వెలిన్ కెరీర్‌ను ఆరంభించింది. అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూసుకోకుండా భారీ విజయాలను దక్కించుకుంది. 2011లో మర్డర్ 2 లో మంచి పాత్రను చేయడం ద్వారా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. హౌస్‌ఫుల్ 2 సినిమాతో 2012లో సూపర్ హిట్‌ను దక్కించుకోవడంతో పాటు, కమర్షియల్‌గా పెద్ద హీరోయిన్ అనే పేరును సొంతం చేసుకుంది. రేస్ 2 లో గ్లామర్ డాల్‌గా, కిక్ లో మంచి నటిగానూ మెప్పించింది. బాలీవుడ్‌లోనే కాకుండా సౌత్‌లోనూ ఈమె నటిగా మెప్పించింది. విక్రాంత్ రోనా సినిమాతో కన్నడ ప్రేక్షకులతో పాటు అన్ని భాషల ప్రేక్షకులను మెప్పించింది. జాక్వెలిన్ ఐటెం సాంగ్స్‌కి పెట్టింది పేరు అనే విషయం తెల్సిందే. ఆ మధ్య పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు సినిమాలో ముఖ్య పాత్రను జాక్వెలిన్ తో చేయించేందుకు చర్చలు జరుగుతున్నాయి అంటూ వార్తలు వచ్చాయి.కొన్ని కారణాల వల్ల పవన్ మూవీ వీరమల్లులో నటించే అవకాశం దక్కలేదు. బాలీవుడ్‌లో ఈ ఏడాది ఇప్పటికే మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన జాక్వెలిన్ చేతిలో మరో రెండు మూడు సినిమాలు సైతం ఉన్నాయి.


## తారక్ లైనప్ అంతా గజిబిజీ..

# వార్ 2 తర్వాత ఏంటి



వరుస సినిమాలు లైన్ లో పెట్టిన ఆయన.. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న డ్రాగన్ సినిమా షూటింగ్ లో ఉన్నారు. జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం చేతినిండా సినిమాలతో బిజీ బిజీగా ఉన్నారు. వరుస సినిమాలు లైన్ లో పెట్టిన ఆయన.. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న డ్రాగన్ సినిమా షూటింగ్ లో ఉన్నారు. ఇక త్వరలోనే ఆయన లీడ్ రోల్ లో నటించిన బాలీవుడ్ సినిమా వార్ 2 ప్రమోషన్ లను కూడా ప్రారంభించనున్నారు. ఈ రెండు ప్రాజెక్ట్ లు మినహాయిస్తే, ఎన్టీఆర్ కు ఇంకా క్రేజీ లైనప్ ఉంది. కానీ ఇందులో ఏది ముందుగా పట్టాలెక్కిస్తారా అనేది కన్ ఫ్యూజన్ గా ఉంది. ఏది ముందు సెట్స్ మీదకు వెళ్తుందో అర్థం కావడం లేదు. ఈ క్రమంలోనే తారక్ త్వరలోనే వార్ 2 సినిమా ప్రమోషన్స్ లో పాల్గొంటారు. ఈ ప్రమోషన్స్ లో ఆయన లైనప్ గురించి ఏమైనా క్లూ ఇస్తారా చూడాలి.అయితే వార్ 2 ప్రమోషన్ లో భాగంగా తారక్ పాల్గొనే ప్రెస్ మీట్ లలో ఆయనకు లైనప్ గురించి అనేక ప్రశ్నలు ఎదురయ్యే ఛాన్స్ ఉంది. తారక్ ను దేవర 2తో పాటు అతని ఇతర చిత్రాల గురించి అడగవచ్చు. అయితే దేవర 2 ఇప్పటికే కన్ఫార్మ్ అయ్యింది. దర్శకుడు కొరటాల శివ కూడా స్క్రిప్ట్ పై పని చేస్తున్నట్లు సమాచారం. దీనితోపాటు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో మురుగన్ అనే మైథలాజికల్ సినిమాకు కూడా ఎన్టీఆర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆయన ప్రాజెక్టుల్లో ఈ సంవత్సరం చివరి నాటికి ప్రశాంత్ నీల్ చిత్రాన్ని కంప్లీట్ చేయాలని ఎన్టీఆర్ టార్గెట్ గా పెట్టుకున్నారు. తర్వాత దేవర 2 సినిమాను ప్రారంభించి, ఆపై త్రివిక్రమ్ సినిమాపై దృష్టి పెడతారని తెలుస్తోంది. అయితే ఇక్కడ త్రివిక్రమ్ సినిమా గురించి స్పష్టత లేదు. మరోవైపు తారక్.. జైలర్ ఫేమ్ దర్శకుడు నెల్సన్ తో ఓ సినిమా చేయనున్నారని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్. ఇవే కాకుండా అమరన్ దర్శకుడితోనూ చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. అలాగే వార్ 2 రిలీజ్ తర్వాత, ఎన్టీఆర్ కు బాలీవుడ్ నుండి కూడా మరికొన్ని ఆఫర్లు రావొచ్చు. కాబట్టి, అతను తన తదుపరి ప్రాజెక్టులపై జాగ్రత్తగా ముందుకెళ్లాల్సి ఉంటుంది. ఏదైమైనా వార్ 2 ప్రమోషన్ల సమయంలో తారక్ అప్ కమింగ్ ప్రాజెక్టులపై ఓ క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉంది.

## త్రిబంధారి బర్బరిక్ వచ్చేస్తోంది.. గెట్ రెడీ!




తెలుగు చిత్ర పరిశ్రమలో భిన్నమైన కథాంశాలతో, విభిన్నమైన ప్రెజెంటేషన్‌తో ప్రేక్షకుల మదిలో నిలిచే సినిమాలు అప్పుడప్పుడూ వస్తుంటాయి. అలాంటి కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాల్లో తాజాగా మంచి హైప్ సంపాదించుకుంటున్న చిత్రం త్రిబంధారి బర్బరిక్. మొదటి గ్లింప్స్ నుంచే ఈ సినిమాకు సూపర్ రెస్పాన్స్ వస్తోంది. ముఖ్యంగా సత్యరాజ్ లాంటి లెజెండరీ యాక్టర్ ప్రధాన పాత్రలో నటించడం సినిమాపై అంచనాలు పెంచింది. బాహుబలి లో కట్టప్పగా అందరినీ మెప్పించిన సత్యరాజ్, ఈసారి బర్బరిక్ పాత్రతో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకోబోతున్నారు.చిత్ర యూనిట్ విడుదల చేసిన పోస్టర్లు, టీజర్, పాటలు ప్రతిదీ కూడా మంచి ఆదరణ తెచ్చుకుంటున్నాయి. ఇటీవల విడుదలైన స్పెషల్ సాంగ్ కూడా సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ పాటలో ఉదయ భాను గ్లామర్ లుక్, రాహుల్ సిప్లిగుంజ్ వాయిస్, ఇన్ఫ్యూషన్ బ్యాండ్ మ్యూజిక్‌తో పాటకు అదనపు ఆకర్షణ వచ్చింది. ఈ స్పెషల్ నెంబర్ సినిమాపై మరింత హైప్ ను తీసుకువచ్చింది.ఇలాంటి బజ్ మధ్య, మేకర్స్ సినిమాను ఆగస్టు 22న గ్రాండ్ గా విడుదల చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఇంకొద్ది రోజుల్లో సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నందున ప్రమోషన్లను వేగవంతం చేయబోతున్నామని నిర్మాతలు చెబుతున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రోమో తో ప్రేక్షకుల్లో ఆసక్తి పెరగడంతో, సినిమా విడుదల కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరికొన్ని డేస్ లోనే కొత్త అప్‌డేట్స్ అందించబోతున్నారని సమాచారం.త్రిబంధారి బర్బరిక్ సినిమాలో ప్రముఖ నటులు సత్యరాజ్, సత్యం రాజేష్, వశిష్ఠ ఎన్ సింహ, సాంచి రాయ్, ఉదయ భాను, క్రాంతి కిరణ్, వీటీవీ గణేశ్, మొట్టా రాజేంద్రన్, మేఘనా తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ముఖ్యంగా ఈ సినిమాలో ఉదయ భాను నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతుండడం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇచ్చేలా ఉంది. ఆమె క్యారెక్టర్ స్టోరీలో మరింత థ్రిల్ కలిగించనుందని యూనిట్ చెబుతోంది.ఈ సినిమాకు కథ, దర్శకత్వ బాధ్యతలు మోహన్ శ్రీవత్సా వహించారు. విజయ్‌పాల్ రెడ్డి ఆదిధాల నిర్మాణంలో వనర సెల్యులోయిడ్ బ్యానర్ పై తెరకెక్కింది. మారుతి టీమ్ ప్రొడక్ట్‌గా ఇది ప్రెజెంట్ అవుతోంది.